TEL: T/TG/ 2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

## విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

నెట్ వర్క్ ఇంచార్జి సెల్ : 9533397954

పబ్లిషర్: హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 102 | గురువారం 05-12-2024 | పేజీలు : 5 | వెల :4/-



## కొణిజేటి రోశయ్య నిఖార్సైన

# హైదరాబాదీ

- రేవంత్ రెడ్డి


- రోశయ్య సమర్థత వల్లే తెలంగాణ మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఆవిష్కృతమైందన్న సీఎం
- వైరి పక్షాలను ఇరుకున పెట్టే విధానాన్ని రోశయ్య నుంచి నేర్చుకోవాలన్న సీఎం
- నెంబర్ 1గా ఎంతమంది మారినా నెంబర్ 2 మాత్రం రోశయ్యే ఉండేవారన్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్: దివంగత మాజీ సీఎం కొణిజేటి రోశయ్య నిఖార్సైన హైదరాబాదీ అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశంసించారు. తనకు రెండు తెలుగు రాష్ట్రాలు సమానమేనని ఆయన ఎప్పుడూ చెప్పేవారన్నారు. రోశయ్య మూడో వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని హైటెక్స్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... రోశయ్య నిబద్ధత, సమర్థత వల్లే తెలంగాణ మిగులు బడ్జెట్‌గా ఆవిష్కృతమైందన్నారు.తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో రోశయ్య తనను ఛాంబర్‌కు పిలిపించుకొని ఎన్నో విలువైన సూచనలు చేశారన్నారు. బాగా మాట్లాడుతున్నానంటూ తనపై ప్రశంసలు కురిపించడంతో పాటు మరింత అధ్యయనం చేసి శాసనసభకు రావాలని చెప్పారని గుర్తు చేసుకున్నారు. తమిళనాడు గవర్నర్‌గా అద్భుతంగా పని చేశారన్నారు. పాలకపక్షంలో ఉంటే ప్రతిపక్షాన్ని.. ప్రతిపక్షంలో ఉంటే అధికార పార్టీని, సీఎంను ఇరుకున పెట్టే విధానాన్ని ఆయన నుంచి నేర్చుకోవాలన్నారు. అప్పుడు ఎవరు ముఖ్యమంత్రులుగా ఉన్నా.. నెంబర్ 2 పొజిషన్ మాత్రం రోశయ్యదే అని గుర్తు చేశారు. నెంబర్ వన్‌లో ఉన్న సీఎం మాత్రమే మారుతుండేవారన్నారు. మర్రి చెన్నారెడ్డి, నేదురమల్లి జనార్ధన్ రెడ్డి, భవనం వెంకట్రామ్, అంజయ్య, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, వైఎస్ రాజశేఖరరెడ్డి... ఇలా ఎందరో సీఎంల వద్ద నెంబర్ 2గా ఉన్నారన్నారు. వీరంతా ప్రభుత్వాన్ని ప్రశాంతంగా నడిపించడానికి కారణం రోశయ్యే అన్నారు.

2

### హైదరాబాద్‌తో సహా నాలుగు రాష్ట్రాలను వణికించిన

# భూకంపం




హైదరాబాద్ : దక్షిణాది రాష్ట్రాల్లోని చాలా ప్రాంతాల ప్రజలను భూ ప్రకంపనలు నిద్రలేపాయి. రెండు సెకన్లపాటు కంపించిన భూమి అందర్నీ భయాందోళనకు గురి చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల్లో ఈ భూ ప్రకంపనల ప్రభావం కనిపించింది.ఉదయాన్నే తెలంగాణలో చాలా ప్రాంతాల్లో ప్రజలు భయంతో బయటకు పరుగులు తీశారు. ఒక్కసారిగా భవనాలు షేక్ అవ్వడం అందర్నీ భయపెట్టింది. ముఖ్యంగా హైదరాబాద్లోని ఉదయాన్నే ఆఫీస్కు వచ్చిన వాళ్లు ఆందోళనకు గురయ్యారు. ఏం జరుగుతుందో తెలియక ఒక్కసారిగా షాక్ అయ్యారు. ఇలాంటి ప్రకంపనలు హైదరాబాద్, హన్మకొండ, వరంగల్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, భద్రాద్రి కొత్తగూడెంలో కనిపించాయి. ఆంధ్రప్రదేశ్లోని విజయవాడ, గుంటూరు ప్రాంతాల ప్రజలు కూడా ఈ భూ ప్రకంపనల ప్రభావాన్ని చూశారు. ఉదయం 7:27 గంటలకు తెలంగాణలోని ములుగులో రిక్టర్ స్కేల్పై 5.3 తీవ్రతతో భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ప్రకటించింది. దీని కారణంగానే తెలుగు రాష్ట్రాలు షేక్ అయినట్టు పేర్కొంది.ఈ ఏడాది మార్చిలో తిరుపతిలో భూకంపం2024 మార్చి 14న ఆంధ్రప్రదేశ్ లో భూకంపం సంభవించినట్లుగా నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ అధికారికంగా ప్రకటించింది. తిరుపతిలో 13.84 అక్షాంశం, 79.91 రేఖాంశం వద్ద భూకంప కేంద్రం ఉన్నట్లుగా పేర్కొంది. ఇది రిక్టర్ స్కేలుపై 3.9 గా నమోదైందని ట్వీట్ చేసింది. భూకంప కేంద్రం ఉపరితలం నుంచి 10 కిలో మీటర్ల లోతులో ఉన్నట్టు వెల్లడించింది. అప్పట్లో ఆదిలాబాద్ జిల్లాలో భూకంపపం2022లో అక్టోబరు 12న రాత్రి భూమి కంపించింది. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్లో భూమి షేక్ అవ్వడంతో ప్రజలంతా బయటకు పరుగులు తీశారు. ఉట్నూర్లోని, వజీర్ పురా, మోమిన్ పురా,

మిగతా 2లో

## ఫోన్ ట్యాపింగ్ కేసు కొట్టేయండి..

## హైకోర్టులో హరీశ్ రావు పిటిషన్






హైదరాబాద్: బిఆర్ఎస్ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు రాష్ట్ర హైకోర్టను ఆశ్రయించారు. తనపై నమోదు అయిన ఫోన్ ట్యాపింగ్ కేసును కొట్టివేయాలంటూ కోర్టులో పిటిషన్ వేశారు. నిన్న సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ ఫిర్యాదు మేరకు పంజాగుట్ట పోలీసులు హరీశ్ రావుపై కేసు నమోదు చేశారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హరీశ్ రావు.. తనతోపాటు, తన కుటుంబ సభ్యుల ఫోన్లు ట్యాప్ చేయించారని.. తనపై అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బందులకు గురిచేశారని ఫిర్యాదులో చక్రధర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కేసుపై హరీశ్ రావు హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. పంజాగుట్ట పీఎస్‌లో నమోదైన కుట్ర కేసును కొట్టివేయాలని పిటిషన్ లో హరీశ్ రావు కోరారు. రాజకీయ దురుద్దేశంతో ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తనపై కేసు నమోదు చేశారని ఆయన ఆరోపించారు. తమ ప్రతిష్ఠను దెబ్బతీసేందుకు కేసులు నమోదు చేశారని పిటిషన్ లో హరీశ్‌రావు కోర్టుకు తెలిపారు.

## రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత కెసిఆర్‌దే : మంత్రి జూపల్లి



హైదరాబాద్: ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత గత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనని ఎక్సైజ్, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు విమర్శించారు. రంగారెడ్డి జిల్లా, ఆమనగల్లులోని శ్రీలక్ష్మీగార్డెన్‌లో బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..పదేళ్ల పాలన చేసిన బిఆర్ఎస్ నేతలు కాంగ్రెస్ ఏడాది ప్రభుత్వంపై బురద జల్లడం సిగ్గుచేటని మండిపడ్డారు. కెసిఆర్ తెలంగాణపై రూ.8 లక్షల కోట్ల అప్పులు మోపారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.67 వేల కోట్ల అప్పులు కటిందన్నారు. గతంలో కెసిఆర్ రూ.3 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని అన్నారు. రైతులకు రైతుభరోసా ఎకరానికి రూ.10 వేలు త్వరలో ఇస్తామన్నారు. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను త్వరలోనే పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కల్వకుర్తి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి, నాగర్‌కర్నూల్ ఎంఎల్ఎలు కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల రాజేశ్వర్‌రెడ్డి, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, పిసిబి మెంబర్ బాలాజీసింగ్, పిసిసి సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాట గీత నర్సింహా, వైస్‌ఛైర్మన్ గూడూరు బాస్కర్‌రెడ్డి, పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



2

## ప్రతి ఆడబిడ్డకు బాకీ పడ్డ రూ.30 వేలు చెల్లించాలి: ఎంఎల్‌సి కవిత

## మళ్లీ అధికారంలోకి

# వస్తాం

- రాజీవ్ విగ్రహం స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహం పెడతాం ..



2



## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా విశ్వాసాన్ని కోల్పోయింది

- ఎంపి ఈటల

2లో

## ప్రజల ఆకాంక్షలు తీర్చడమే అసలు సవాల్: ఫడ్నవీస్



ముంబయి : దేవేంద్ర ఫడ్నవీస్ మహారాష్ట్ర బిజెపి శాసనసభా పక్షం నేతగా బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం విధాన్ భవన్‌లో నిర్వహించిన శాసనసభా పక్షం సమావేశంలో ఫడ్నవీస్ (54) బిజెపి శాసనసభా పక్షం నేతగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి, బిజెపి కేంద్ర పరిశీలకుడు విజయ్ రూపాని ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలు తీర్చడమే అసలు సవాల్: ఫడ్నవీస్ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలోనే అసలైన సమస్య ఉందని ఫడ్నవీస్ అన్నారు. తనపై నమ్మకం ఉంచినందుకు ప్రధాని నరేంద్ర మోడీకి కూడా ఫడ్నవీస్ ధన్యవాదాలు తెలిపారు. 'మా బాధ్యత పెరిగింది. మేము మరింత కష్టపడి పని చేయాలి. మా నుంచి ప్రజల ఆకాంక్షలను సాఫల్యం చేయడమే ముందు ఉన్న పోరాటం. దీనిని సాధించేందుకు మా మిత్ర పక్షాలతో కలసి మేము కృషి చేయాలి' అని ఆయన

మిగతా 2లో

# గ్యారంటీల గారడితో తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### అన్నదాత అరిగోశలు. మోసపోయిన మహిళలు,

### ఉద్యోగుల గోసలు 6 అబద్ధాలు....66 మోసాలు



**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ అప్రజాస్వామిక మోసపూరిత పాలనలో గోస పడుతున్న బాధితులకు భరోసానిచ్చేందుకు భారతీయ జనతా పార్టీ భరోసా కల్పించేందుకు బిజెపి రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు జగిత్యాల నియోజకవర్గంలో ప్రజావ్యతిరేక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ ఆరు గ్యారంటీల అమలుపై చార్జిషీట్ విడుదల చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జ్ బోగ శ్రావణి ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని అధికారం లోకి వచ్చి ఏడాది పాలనను పూర్తి చేసుకుంది కానీ నమ్మి ఓటు వేసిన ప్రజల జీవితాల్లో మార్పు మాత్రం రాలేదు, కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు గ్యారెంటీల గారడితో తెలంగాణ ప్రజలను అనేక రకాలుగా దగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు విజయోత్సవాల పేరిట మరిన్ని అబద్ధాల ప్రచారానికి తెరలేపుతోంది.డిసెంబర్ 7న కాంగ్రెస్ ఏడాది పాలన పూర్తవుతున్న సందర్భంగా కాంగ్రెస్ సర్కారు వైఫల్యాలపై భారతీయ జనతా పార్టీ తెలంగాణ ప్రజల తరఫున విడుదల చేస్తున్న చార్జీషీట్.జగిత్యాల నియోజకవర్గం లో ప్రధాన సమస్య అయిన యావర్ రోడ్ మరియు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్యలు ఇప్పటి వరకు ముందుకు సాగని పరిస్థితి జగిత్యాల నియోజక వర్గంలో ఒకరు 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. మరొకరు జగిత్యాల అభివృద్ధి కోసమని కాంగ్రెస్ పార్టీలో దొంగ చాటున చేరారు.కానీ అభివృద్ధి మాత్రం కాలేదు. రైతులందరికీ రూ.2 లక్షల పంట రుణమాఫీ ఏకకాలంలో చేస్తామన్నారు కానీ అది కొంతమంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేశారు,ప్రతి ఏటా రైతు భరోసా కింద రైతులు కౌలురైతులకు ఎకరానికి ఇస్తామన్న రూ.15,000 ఇప్పటివరకు ఇవ్వకుండా మోసం చేసింది. యువ వికాసం కింద విద్యార్థులకు ఇస్తామన్న రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు అనే అమలుకు నోచుకోలేదు. మరి యు అదేవిధంగా నిరుద్యోగులకు నెలకు రూ. 4 వేలు చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వ లేదు,మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతి నెల రూ. 2500 చొప్పున ఆర్థిక సాయం అందని ద్రాక్ష గానే మిగిలిం ది.మహిళలకు ఆర్టీసీ బస్సులు ఉచిత ప్రయాణం అమలు చేశామని ప్రగల్బాలు పలుకుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం బస్సులను తప్పించడంతో రద్దీ పెరిగి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి సంవత్సరం కావస్తున్న ఇంతవరకు ఏ ఒక్కరికి కొత్త పెన్షన్ మంజూరు కాలేదు,ప్రతి ఆటో డ్రైవర్ కు సంవత్సరానికి 12000 ఆర్థిక సాయం అందిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేదు ఇప్పటివరకు,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడిచినా కూడా బీసీ డిక్లరేషన్ కానీ సబ్ ప్లాన్ కానీ అమలు చేయలేదు,అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన ఏ ఒక్క అర్హుడికి కూడా రేషన్ కార్డు అందరి పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళల భద్రత ప్రమాదం లో పడింది మహిళలపై వేధింపుల కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయి,కాంగ్రెస్ ప్రభుత్వం అసమర్థత పాల నతో తెలంగాణ రాష్ట్రం మరింత అప్పుల ఊగులోకి కూరుకుపోతుంది,ఈ కార్యక్రమంలో జగిత్యాల్ పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, మండల అధ్యక్షులు నలువాల తిరుపతి,అడెపు నర్సయ్య, రామ్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శిలు ఆముదరాజు, సిరికొండ రాజన్న, జిల్లా కోశాధికారి సుంకేట దశరథ్ రెడ్డి, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సాంబారి కళావతి, జిల్లా అధికార ప్రతినిధి భూమి రమణ, మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, పూజారి శ్రీనివాస్, మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, టౌన్ ఇంచార్జ్ మ్యాదరి అశోక్, పవన్ సింగ్, గాదస్ రాజేందర్,సింగం పద్మ, దీటి వెంకటేష్, చెరుకు గంగారెడ్డి, మహేష్ యాదవ్, కందుకూరి లక్ష్మణ్, చిట్యాల రాము మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అలంపూర్ క్షేత్రంలో అవకతవకలు

### ఆగ్రహం వ్యక్తం చేసిన కొత్తకోట శివానంద స్వామీ



**వనపర్తి ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :** తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠమైన అలంపూర్ జోగులాంబ అమ్మవారి క్షేత్రాన్ని సందర్శించిన కొత్తకోట శివానంద స్వామి దర్శించారు. గత కొన్ని రోజులుగా జోగులాంబ అమ్మవారి క్షేత్రంలో పలు ప్రచారాల నేపథ్యంలో క్షేత్రానికి చేరుకొన్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం దేవస్థానం పాలకమండలి ఈవో సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అలంపూర్ క్షేత్రంలో ఎలాంటి జరుగుతున్నాయని ప్రశ్నిస్తూ ఆలయానికి విరుద్ధంగా ప్రచారం చేయు వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. సామాన్య భక్తులకు కనీస సౌకర్యాలు లేవని ఆలయానికి విఐపిలే ముఖ్యమ వారికే సకల సౌకర్యాలు కల్పిస్తున్నారని ఆలయంలో గత పది సంవత్సరాల నుంచి పనిచేస్తున్నా ఉద్యోగులను పర్మినెంట్ చేయడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నట్లు పేర్కొన్నారు. దేవస్థానంలోని పలు ఆలయాలలో పనిచేయాల్సిన ఉద్యోగులు రాకున్నా నెలసరి వేతనాలు అందుతున్నాయని అమ్మవారి ఆలయంలో నియమానుసారంగా పూజలు జరగటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయంలో జరుగుతున్న పలు వివాదాలపై త్వరలోనే స్పందిస్తామని దేవస్థాన ఈఓ పురేందర్ పేర్కొనడం జరిగిందన్నారు.

## బంగ్లాదేశ్లో హిందువుల పై దాడిని ఖండించిన హిందూ ఐక్య సేవా సమితి




**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**గత కొద్ది నెలల నుండి బంగ్లాదేశ్ లో హిందువులపై వారి వ్యాపారాలపై వారి కుటుంబాలపై , అలాగే వారి మానప్రాణాలపై, త్రీవంగా దాడి చేస్తూ అక్కడి ప్రభుత్వం హిందువులపై దాడి చేయమని ప్రోత్సహిస్తూ , దౌర్జన్యాలు చేస్తూరు.ఇది యావత్ భారతదేశంతో పాటు ప్రపంచంలో ని నలుమూలన ఉన్న హిందూ సంఘాలు తీవ్రంగా ఖండించడం జరిగింది. భారతదేశ ప్రధానమంత్రి వర్యులు కూడా ఇక్కడి బంగ్లాదేశ్ దౌత్య వేతను పిలిపించి వారిని గట్టిగా మందలించడం జరిగింది.బుధవారం నిర్మల్ జిల్లా హిందూ ఐక్య సేవాసమితి వారు జిల్లా కేంద్రంలో నిరసన తెలుపడం జరిగింది.బాసర హిందూ ఐక్య సేవా సమితి సభ్యులు కూడా వారికి సంఘీభావం ప్రకటించడం జరిగింది. ఇలాంటి దాడులు జరుగుతే సహించేది లేదు. వారికి వెన్నంటే ఉంటామని చెప్పి నిర్మల్ జిల్లా సాక్షిగా వారికి మద్దతు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా హిందూ సేవా సమితి సభ్యులు అలాగే వివిధ హిందూ సంఘాల నాయకులు కూడా పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న లక్ష్మి



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**బాసర మండల కేంద్రంలో ప్రతి బుధవారం కూరగాయల విక్రయ మార్కెట్ జరుగుతుంది.నిత్యం మండలంలోని గ్రామాలకు చెందిన వినియోగదారులు సంతకు వచ్చి కూరగాయలను కొనుగోలు చేసి తమ ఇంటికి తీసుకెళ్తారు.అయితే నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలో పిడి ఉపాధ్యాయురాలుగా విధులు నిర్వహిస్తున్న సుమలత విధులను ముగించుకొని కూరగాయ సంతకు బయలుదేరి వెళ్లింది.దీంతో నిత్యం రద్దీగా ఉండే కూరగాయ మార్కెట్లో ఉపాధ్యాయురాలు. సుమలత కు చెందిన సుమారు 20వేల రూపాయల విలువైన మొబైల్ ఫోన్ ను అక్కడే మర్చిపోయింది.ముధోల్ నియోజకవర్గం తాండూర్ మండలం కోలూరు గ్రామానికి చెందిన లక్ష్మి అనే కూరగాయల మహిళా వ్యాపారికి మొబైల్ ఫోన్ కనిపించడంతో మర్చిపోయిన ఉపాధ్యాయురాలు ఫోనును నిజాయితీతో తిరిగి అప్పచెప్పింది దీంతో ఉపాధ్యాయురాలుతో పాటు స్థానికులు లక్ష్మిని అభినందించారు.నిత్యం కూరగాయ మార్కెట్లో ఎక్కడో ఒకచోట మొబైల్ ఫోన్ లను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకు వెళ్లడం చూస్తాం కానీ ఓ సామాన్యురాలు తన నిజాయితీతో ఫోనును తిరిగి ఉపాధ్యాయురాలు. సుమలతకు అప్పజెప్పడం ఆమె అందరికీ ఆదర్శం అని పలువురు కొనియాడారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ కు 3కోట్ల 54 లక్షల నిధుల మంజూరు



**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ సమస్య పరిష్కారం కోసం కుబీర్ మండలంలోని దోడర్న గ్రామంలో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి 3కోట్ల 54 లక్షల రూపాయల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్ తెలియజేశారు. 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే ఆ ప్రాంత రైతులకు విద్యుత్ పరంగా సమస్య తీరుతుందన్నారు. సమస్యను ప్రభుత్వానికి విన్నవించడంతో సబ్ స్టేషన్ మంజూరు చేయడం పట్ల ఇంచార్జ్ మంత్రి, సంబంధిత శాఖ మంత్రి కి ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

## ములుగు డిగ్రీ కళాశాలలో ఘనంగా క్రీడా సాహిత్య కార్యక్రమాలు

**ములుగు ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన – ప్రజా విజయోత్సవాలను పురస్కరించుకొని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ములుగులో విద్యార్థులకు క్రీడ మరియు సాహిత్య కార్యక్రమాలు నిర్వహించడమైనది. ఇందులో అంతర్భాగంగా బాలురు మరియు బాలికలకు వేరు వేరుగా రన్నింగ్ పోటీలు, క్యారమ్స్, మ్యూజికల్ చైర్స్ మరియు వకృత్వ పోటీలను నిర్వహించడమైనది. కళాశాల గణితశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొప్పుల మల్లేశం మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల శారీరక వికాసం తో పాటు మానసిక వికాసానికి తోడ్పడి ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల పట్ల ప్రత్యేక ఆసక్తిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ పోటీల కన్వీనర్ డాక్టర్ శంకర్ మాట్లా డుతూ...ఈ క్రీడల్లో పాల్గొన్న ప్రతి విద్యార్థి తమదైన శైలిలో ప్రతిభా సామర్థ్యాన్ని ప్రదర్శించడం గొప్ప విషయంగా కొనియాడారు. ఈ క్రీడల్లో దాదాపు 100 మంది విద్యార్థు లు పాల్గొన్నట్లు తెలిపారు.రన్నింగ్ పోటీలకు కన్వీనర్ గా డాక్టర్ అనిల్ కుమార్, క్యారం బోర్డ్ పోటీలకు డాక్టర్ సరిత, మ్యూజికల్ చైర్ పోటీలకు డాక్టర్ ఉదయ్ శ్రీ, వకృత్వ పోటీలకు డాక్టర్ విజిత లు కన్వీనర్ గా వ్యవ హరించారు.వకృత్వ పోటీల్లో ఎం యువరష్మి, సిహెచ్ రవళి, వైష్ణవి, రన్నింగ్ పోటీల్లో బాలుర విభాగంలో డి పూర్ణచందర్, జి రంజిత్ బాలికల విభాగంలో కే ప్రశాంతి, పి సమతబీ క్యారం బోర్డు బాలుర విభాగంలో సత్యప్ర కాష్, తేజ, బాలికల విభాగంలో ఈ యమున, శృతి మ్యూజికల్ చేరు బాలల విభాగంలో రేవంత్, అన్సర్, బాలికల విభాగంలో శృతి,సుస్మిత లు విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు డాక్టర్ భాస్కర్ మరియు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ నవీన్ సలహాదారులుగా వ్యవహరించారు. అదే విధంగా అధ్యాపకులు ఆర్ తేజోలత, రమేష్, మహమ్మద్ మౌలానా, అనిత,శ్రీను,లక్ష్మి, షరీఫా,ఐలయ్య, రమేష్, రామచందర్,మహేందర్,పరమేష్,కవిత తదితరులు పాల్గొన్నారు.

## కిలేడీ వలపు వలకు బలైన ఎస్ఐ హరీశ్

### ప్రేమ పేరుతో దగ్గరై పెళ్లికి ఒత్తిడి తేవడంతోనే అఘాయిత్యం

### గతంలో ముగ్గురు యువకులను ప్రేమ పేరుతో బ్లాక్‌మెయిల్



**ములుగు ప్రతినిధి ( మన వెలుగు ) డిసెంబర్ 04 :**రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించిన ములుగు జిల్లా వాజే డు ఎస్సై రుద్రారపు హరీశ్ (29) ఆత్మహత్య ఘటన నిగ్గు తేల్చేందుకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో విస్తుపోయే విషయాలు వెలుగుచూస్తు న్నాయని సమాచారం. ముళ్లకట్ట అంతర్రాష్ట్ర వంతెన పక్కనే ఉన్న ప్రైవేట్ రిసార్టులో ఎస్సై హరీశ్ సోమవారం ఉదయం తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని బలవన్మరణానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఆ సమయంలో గదిలో ఓ యువతి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అయితే రక్తపు మడుగులో విగతజీవి గా ఉన్న హరీశ్ మృతదేహంపై ఓ యువతి పడి రోదించిన ఫొటో లు, వీడియోలు వైరల్ అయ్యాయి.ఘటన అనంతరం పేరూరు పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకుని పోలీసస్టేషన్‌కు తరలించారు. సంఘటన ఎలా జరిగింది? ఆ సమయంలో అక్కడ ఆమె ఎందు కు ఉందనే అంశాలపై విచారించారు. ఈ క్రమంలో పలు విస్తుపోయే విషయాలు పోలీసుల దృష్టికి వచ్చినట్లు తెలుస్తోంది.ఆ యువతి సూర్యాపేట జిల్లా వాస్తవ్యురాలిగా గుర్తించారు. అక్కడి పోలీసులను సంప్రదించగా సదరు యువతి గతంలో ముగ్గురు యువకులకు ప్రేమపేరుతో దగ్గరై పెళ్లికి ఒత్తిడి చేసి వారు ఒప్పుకోకపోవడంతో కేసులు పెట్టించినట్లు తేలింది. ఈమె వేధింపులు భరించలేక ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించగా అతడి కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదుతో ఆమెపై ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసు నమోదైనట్లు సమాచారం. సమాజంలో పలుకుబడి, ఆర్థికంగా ఉన్న వారిని లక్ష్యంగా చేసుకుని లొంగదీసుకోవడమే పనిగా పెట్టుకున్న ఆ యువతి ఏడాది క్రితం ఎస్సై హరీశ్‌కు ఫోన్‌లో కాంటాక్ట్ అయినట్లు సమాచారం.ఈ క్రమంలో వారిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగి ప్రేమకు దారితీసిందని, అయితే ఆమె గురించి అసలు విషయాలు తెలియడంతో ఆమెతో పెళ్లికి హరీశ్ నిరాకరించాడని సమాచారం. ఈ క్రమంలోనే హరీశ్ కుటుంబసభ్యులు చూసిన సంబంధాన్ని చేసుకునేందుకు అంగీకరించాడని, కానీ తనను పెళ్లి చేసుకోకుంటే రోడ్డుకీడుస్తానని, ఇప్పుడు తాను గర్భవతినని సదరు యువతి హరీశ్‌ను భయపెట్టడంతో తీవ్ర ఆందోళనకు గురైన ఆయన ఎక్కడ పరువుపోతుందోననే బలవన్మర ణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఎస్సై హరీశ్ మృతిపై తొలుత అనేక ఊహాగానాలు వినిపించాయి. ఉన్నతాధికా రుల వేధింపులు, పని ఒత్తిడి అంటూ ప్రచారమైంది.ఈ నేపథ్యంలో ఆయన మరణానికి దారి తీసిన పరిస్థితులను నిగ్గుతేల్చేందుకు పోలీసు అధికారులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ క్రమంలో సూర్యాపేట యువతి అసలు బండారం బయటపడింది. కాగా, ఆ యువతిని సోమవారం సాయంత్రమే ఇద్ద రు మహిళా కానిస్టేబుళ్లను ఎస్కార్ట్‌గా ఇచ్చి దూద్యా తండాకు తీసుకెళ్లి తల్లిదండ్రు లకు అప్పగించారు. పోలీసుశాఖలో ఉజ్వల భవిష్యత్తు ఉన్న హరీశ్ జీవితం విషాదంగా ముగిసిపోవడం కుటుంబ సభ్యులను, సన్నిహితులను తీవ్రంగా కలచివేస్తోంది.

## భూమి కదలిక పై ఉలికిపడ్డ జనం



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**వాజేడు మండల ప్రజలు బుధవారం ఉదయం ఏడు గంటల 27 నిమిషాల లో భూమి కొన్ని సెకన్లతో పాటు ఊగిన భూమి చూసి కొందరి ఇళ్లల్లో వస్తువులు కింద పడిపోగా ఇండ్లపై రేకులు భయంకరంగా శబ్దం వేయడంతో ప్రజలు ఆందోళనతో ఇంట్లో ఉన్న వారంతా బయటికి పరుగులు తీశారు. ప్రతిరోజు ఉదయమే ఇండ్ల పైకి కోతులు వస్తున్నాయేమో అందరూ భావించినప్పటికీ భూమి కంపించినతో ఆందోళన చెందారు. ఊగిన భూమిని చూసి పలువురు ఏమవుతుందో అని ఒకేసారి ఉలిక్కిపడ్డ జనం. చెట్లు, రేకులు చెట్లు, కంపించాయి అనే భయంతో వాజేడు ప్రజలు భూకంపమా? సునామీనా అని ప్రజల్లో భయాందోళన చెందుతున్నారు.

## జిన్నింగ్ మిల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**అదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజర్షి షా గుడిహత్నూర్ మండల కేంద్రంలో గల జిన్నింగ్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి కోనుగోలు వివరాలను అడిగి తెలుసుకున్నా రు.ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారి పత్తి తేమ శాతం, ఆన్ లైన్ లో డేటా నమోదు, మాయిచ్చర్ డిస్ప్లే అవు తున్న వాటిని పరిశీలించి , రైతులకు ఎలాంటి ఇబ్బం దులూ తలెత్తకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయా లని,8 శాతం తేమ ఉన్న పత్తి క్వింటాలుకు రూ.7,521 మద్దతు ధరపై కొనుగోలు చేస్తుందన్నారు.అనంతరం గుడిహత్నూర్ ఎంపిడిఓ కార్యాలయంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ను ఎంట్రీ చేస్తున్న తీరును పరిశీలించి తప్పులు లేకుండా అన్ని కాలమ్స్ ఎంట్రీ చేయాలనీ అన్నారు.ఈ కార్యక్రమం లో తహశీల్దార్ కవిత రెడ్డి, ఎంపిడిఓ, ఎంఈవో, తదితరు లు పాల్గొన్నారు.

మన వెలుగు
ప్రజా పక్షం ప్రజల పత్రిక తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# సైబర్ నేరాల, సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి





**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలమేరకు సైబర్ నేరాలు పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం సైబ ర్ జాగక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి , సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యం అని సైబర్ సెల్ డిఎస్పీ రంగ రెడ్డి అన్నారు. అందులో బాగంగా విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపై అవగా హన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆద్వ ర్యంలో సైబర్ జాగక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన , నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుత%శీ% ఓఎల్ఎక్స్ మోసాలు,ఎపికే ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్సాప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ యొక్క కార్యక్రమంలో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పాటుపడుదాం

**నారాయణ పేట ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**నారాయణ పేట జిల్లా కార్యవర్గ సమావేశంలో టీయూడ బ్ల్యూజేఐజేయూ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ జర్నలిస్ట్ ల హక్కుల సాధన కోసం పాటుపడుదామని,జర్నలిస్టుల హక్కులు డిమాండ్ల సాధన కోసం సమిష్టిగా పనిచేసి పని చేద్దామని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అన్నారు. మక్తల్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం టి యు డబ్ల్యూజే ఐజేయి జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శివ కుమార్, డిజిటల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘుగణప హాజర య్యారు. ఈ సందర్భంగా సమావేశంలో జిల్లా జర్నలిస్టుల సంక్షేమం, జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్ గా ఉన్న ప్లాట్ల సాధన, విద్యా వైద్యంపై కార్యవర్గ సమావేశం లో చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో అత్యధిక సభ్యత్వం కలిగిన మన యూనియన్ బలం ఎంతో ఇటీవల జరిగిన జిల్లా మహాసభలో రుజువైందన్నారు. జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చిన జిల్లా రాష్ట్ర నాయకత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కాగ ఇటీవల ఉట్కూరుకు చెందిన మన తెలంగాణ రిపోర్టర్ నర్సిములు రోడ్డు ప్రమాదంలో గాయపడితే ప్రెస్ అకాడమి చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ యూనియన్ రాష్ట్ర నాయ కత్వం స్పందించి నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించడంలో కృషి చేసినందుకు యూనియన్ కు ఉట్కూరు జర్నలిస్టుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో సైతం జర్నలిస్టుల సమస్యల పట్ల అన్ని విధాల కృషి చేస్తామన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రి దేషన్ కార్డులు అందించేందుకు యూనియన్ తరపున కృషి చేస్తామన్నారు.



అనంతరం నూతన అదనపు కార్యదర్శిగా నరసింహ ( 99 టీవీ) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో కోస్గి మండలం నుండి టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు సీనియర్ విలేకరి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.



# బొటానికల్ గార్డెన్ లో ప్రజాపాలన ప్రజా విజయోత్సవం లో పాల్గొన్న సీఎం రేవంత్

**శేరిలింగంపల్లి (మన వెలుగు) డిసెంబర్ 04 :**శేరిలింగంపల్లి డివిజన్ లోగల బోటానికల్ గార్డెన్స్ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన ప్రజా విజయోత్సవంను పురస్కరించుకుని తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ వారు ఏర్పాటుచేసిన వృక్ష పరిచయ క్షేత్రంలో భాగంగా బోటానికల్ థీమ్ పార్క్వ వర్చ్యువల్ వైల్డ్ లైఫ్ సఫారీ %ꠑ% ఫౌండేషన్ ఫర్ ఫారెస్ట్, ఈకో టూరిజం డెవలప్మెంట్ ఆఫీస్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ , జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి , శేరిలింగంపల్లి శాసనసభ్యులు అరికపూడి గాంధీ తదితర డివిజన్ల కార్పొరేటర్లతో కలిసి పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ .

# అబద్దాల కాంగ్రెస్ పార్టీకి ప్రజలే గుణపాఠం చెప్పాలి

### మాయమాటలతో ప్రజల్ని మోసం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

### బిజెపి ఛార్జ్ షీట్ ప్రోగ్రాం నియోజకవర్గ కన్వీనర్ రాజేష్ బాబు

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 04 :**ఎన్నికల్లో హామీలిచ్చి ఏడాది పూర్తయిన హామిలు నెరవేర్చకుండా అబద్దాలతో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తుందని బిజెపి చార్జిషీట్ ప్రోగ్రాం నియోజకవర్గ కన్వీనర్ రాజేష్ బాబు, బిజెపి నియోజకవర్గ నాయకులు నర్సా గౌడ్ అన్నారు. ముధోల్ మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై చార్జి షీట్ ను విడుదల చేసిన సందర్భంగా వారు మాట్లాడారు. రుణమాఫీ కేవలం 48 శాతం మాత్రమే పూర్తి చేశారని పూర్తిస్థాయిలో మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. 4000 రూపాయల పెన్షన్, మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రెండు వేల రూపాయలు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. అబద్దాలను కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. పది సంవత్సరాల పాలనలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మాయ మాటలతో కాలం వెళ్ల దీసి అభివృద్ధి చేయకపోతేనే ప్రజలు ఓడగొట్టారని కాంగ్రెస్లో చేరి ప్రొసీడింగ్ లు ఇస్తూ మళ్లీ ప్రజల్ని మోసం చేస్తున్నార న్నారు. ముధోల్ లో ఆసుపత్రి భవన నిర్మాణం, మార్కెట్ యార్డ్ ఏర్పాటు, ఏమైందని ప్రశ్నించారు. పది సంవత్సరా ల్లో నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో సమస్యలు పరిష్కారం కాలేదని , ప్రస్తుతం ఉపాధి హామీ నిధుల ప్రొసీడింగ్ లు చూయిస్తూ గొప్పలు చెప్పుకోవడం సరికాదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులు సిసి రోడ్ల కోసం



నియోజకవర్గానికి 20 కోట్లు కేటాయించడం జరిగింద న్నారు. ఆ నిధులను తమ నిధులు అంటూ చెప్పుకుం టున్నారన్నారు. రేపు బైంసాలో జరగబోయే బిజెపి భారీ జన సభలో పెద్ద మొత్తంలో నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మోహన్ రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ఉమ్రిజిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్






**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**ఆదిలాబాద్ జిల్లా పాలనాధికారి రాజర్షి షా జిల్లాలోని గుడిహత్నూర్ మండలంలోని ఉమ్రి జి ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి వసతి సదుపాయాలు పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం లో వండిన వంటలను పరిశీలించి విద్యార్థులకు క్వాంటిటి ప్రకారం భోజనం ఇస్తున్నారా, విద్యార్థులందరికి సరిపడా భోజనం వండుతున్నారా, రోజు వారిగా బియ్యం, పప్పు, కూరగాయలు ఎన్ని కిలోలు వండుతున్నారు ,?తదితర వాటి పై ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులను భోజనం ఎలా ఉంది, చికెన్ కర్రీ నెలలో ఎన్ని సార్లు పెడుతున్నారు, కోడి గ్రుడ్లు ఎప్పుడె ప్పుడు ఇస్తున్నారు, కొత్త యూనిఫాం అందరికీ వచ్చాయా, పదవ తరగతి ప్రత్యేక తరగతులు నడుస్తున్నాయా, తదితర వాటి పై ఆరా తీసి భోజనం చేసే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చికెన్ కర్రీ నెలకు 4 సార్లు పెడుతున్నారని, యూనిఫాం అందరికీ వచ్చాయని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులకు విజయ డైరీ పాలు సరఫరా అవడం లేదని తెలుపగా, వెంటనే విజయ డైరీ అధికారికి ఫోన్ చేసి పాలు సరఫరా పై ఆరా తీయగా ఆశ్రమ పాఠశాలకు పాలు సరఫరా చేస్తామని విజయ డైరీ మధుసూదన్ తెలిపారు. స్టోర్ రూమ్, కిచెన్, తదితర వాటిని పరిశీలించి , స్టోర్ రూమ్ లో నిల్వ ఉంచిన సన్నబియ్యం, కూరగాయలు, కోడిగుడ్లు, వంట నూనె, పప్పు దినుసులు, ఇతర సరుకుల నాణ్యతను, టాయిలెట్స్ లను పరిశీలించారు. విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించి, మెనూ ప్రకారం క్వాలిటీ మెంటెన్ చేయాలనీ, భోజనం వండడానికి ముందే ప్రతి రోజు సరుకుల నాణ్యతను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం లో భోజనం తయారు చేయాలనీ, విద్యార్థులకు భోజనం వడ్డించేటప్పుడు చేతికి గ్లౌస్ లు, తలకు టోపీ కానీ వస్త్రం కట్టుకోవాలని ఆహార పదార్థాలను స్టీల్ డబ్బాలలో భద్రపర్చి, వాటిపై మూతలు భిగించాలని అన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం, ఉదయం, సాయంత్రం సమయాలలో అల్పాహారం, స్నాక్స్ అందిం చాలని సూచించారు. నీటి సంపు, వాటర్ ట్యాంక్ లను పరిశీలించి ఎప్పటికప్పుడు ట్యాంకులను శుభ్రపరచాలని అన్నారు. విద్యార్థులు భోజనం చేసిన తరువాత ప్లేట్స్, చేతులు శుభ్రం చేసుకోవడానికి సబ్బు, తదితర మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సరుకు లు పాడవకుండా తగు జాగ్రత్తలు పాటించి భద్రపరచాలని, ఆహార పదార్థాలు కలుషితం కాకుండా ప్రత్యేక శ్రద్ధతో చూపాలని తెలిపారు. ఆర్.ఓ వాటర్ ప్లాంట్ పనిచేయడం లేదని, మరమ్మత్తులు చేయించాలని తెలుపగా సంబం ధిత అధికారిని ఆర్ ఓ ప్లాంట్ కు సంబంధించి వివరాలు సేకరించి మరమ్మత్తులు చేయించాలని పేర్కొన్నారు. అనంతరం రిజిష్టర్ లను పరిశీలించి, వివరాలు ఎప్పటిక ప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు భోజన్న, ఉపాధ్యాయు లు, తదితరులు ఉన్నారు.

# ఏసీబీ కి చిక్కిన మరో మార్కెటింగ్ అధికారి




**నిర్మల్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :** నిర్మల్ జిల్లా కేంద్రంలో మరో అధికారి ఏసీబీ చేతికి చిక్కారు మార్కెటింగ్ శాఖ అధికారి శ్రీనివాస్ ఓ బాధితుని దగ్గర నుండి 10000 లంచం డిమాండ్ చేసి 7000 రూపాయల అంగీకరించగా, సదరు బాధితులు ఏసీబీకి సమాచారం అందించాడు దీంతో బుధవారం బాధితుని వద్ద నుంచి డబ్బులు తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుపడ్డాడు అనంతరం కేసు నమోదు చేసి ప్రత్యేక న్యాయమూర్తి కరీంనగర్ వద్ద హాజరు పర్చనున్నట్లు అధికారులు తెలిపారు

# కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అన్ని అబద్ధాలే



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 04 :**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అబద్ధం అని ముధోల్ నియోజకవర్గం బిజెపి ప్రోగ్రాం ఇంచార్జి రాజేష్ బాబు, బిజెపి మండల నాయకులు నర్సాగౌడ్ అన్నారు. కాంగ్రెస్ 6 అబ్దదాలు 66మోసాలు పై నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చార్జిషీట్ ను బుధవారం విడుదల చేశారు. మహాలక్ష్మి,రైతు బరోసా,గృహ జ్యోతి ,ఇండ్లు,యువ వికాసం తో పాటు ఆయా పథకం లను సిఎం అమలు చేయటం లేదని వారు ఆరోపించారు. అబద్ధం కాంగ్రెస్ పార్టీ అని వారు పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలవడానికి కాంగ్రెస్ ఎన్నో హామీలు ఇచ్చి తర్వాత మర్చిపోవడం సరికాదని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలకు వివరిస్తామని వారు తెలిపారు. గురువారం భైంసా లో బిజెపి ఆధ్వర్యంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. బహిరంగంగా సభకు అధిక సంఖ్యలో తరలిరావాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ సాయిరాం,నాయకులు దత్తాద్రి, శ్యామ్ రావు, రాంచందర్, భూమన్న,గడ్డెన్న , ధర్మపురి శ్రీనివాస్, అంబర్ సింగ్, ముత్యం, తదితరులు పాల్గొన్నారు.

# విట్టల్ రెడ్డిని విమర్శిస్తే ఖబర్దార్



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 04 :**భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్ జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ రాజన్న ఏఎంసి వైస్ చైర్మన్ ఫారూఖ్ ,సర్పంచ్ సంగం అధ్యక్షులు సంజీవరెడ్డి మరియు మాజీ సర్పంచ్లు ఎంపీటీసీలు కోఆప్షన్ మెంబర్ పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ ఎన్నికలలో హామీ ఇచ్చిన గ్యారెంటీలు రైతు రుణమాఫీ ఎల్పిజి పై 500 సబ్సిడీ రైతులకు వడ్ల పైన 500 బోనస్ అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి వాళ్లు బిఆర్ఎస్ వాళ్లు విమర్శిం చడం సరికాదని ఈ కార్యక్రమంలో తెలియజేశారు బిజెపి వాళ్లను అభివృద్ధి చేయడం చేతకాక ప్రజల కోసం మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి అనేక కార్యక్రమాలు సీఎం రిలీఫ్ ఫండ్ అభివృద్ధి ప్రెసిడెంట్ కాపీలు నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజలకు అందిస్తుంటే చూడబుద్ధిగాక విమర్శిస్తున్నారు ఇది సరైన పద్ధతి కాదని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు గతంలో మాజీ ఎమ్మెల్యే వద్ద పదవులు అనుభవించి స్వార్థం కోసం వేరే పార్టీలో చేరి మాజీ ఎమ్మెల్యే పై విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకోమని ఖబర్దార్ అని అన్నారు.

# ట్రస్మా క్రీడల్లో రవీంద్ర విద్యార్థులు ప్రతిభ



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 04 :**మండల కేంద్రమైన ముధోల్ లోని రబింద్రా ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాల స్థాయి క్రీడల్లో సత్తాచాటారు. అథ్లెటిక్ జూనియర్ బాలుర విభాగంలో 100 మీటర్ల పరుగు పందెంలో దత్తహరి జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించాడు. అదేవిధంగా బాలికల విభాగంలో శరణ్య జిల్లాస్థాయిలో తృతీయ బహుమతి, అథ్లెటిక్ జూనియర్ బాలుర విభాగంలో 200 మీటర్ల పరుగు పందెంలో గోవింద్ జిల్లా స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. లాంగ్ జంప్ లో దత్త హరి మొదటి బహుమతి సాధించి సత్తాచాటాడు. అదేవిధంగా జూనియర్ కబడ్డీ విభాగంలో రబింద్రా జట్టు జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి బహుమతిని కైవసం చేసుకుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఆసంవార్ సాయినాథ్, కరస్పాండెంట్ రాజేందర్ విద్యార్థులను అభినందించారు. చదువుతోపాటు క్రీడల్లో విద్యార్థులు రాణించడం అభినందనీయమన్నారు. క్రీడలు శారీరకంగా మానసికంగా ఉల్లాసాన్ని కలిగిస్తాయని అదేవిధంగా ఆరోగ్యాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. క్రీడలు విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు దోహదపడతాయని వెల్లడించారు. పిఈటిలు మీనా, ముత్తన్నను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న శ్రీరామమందిరం ప్రతిష్ట ఉత్సవాలు

**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 04 :**ముధోల్ మండలంలో అష్ట గ్రామంలోని శ్రీరామచంద్రుడి మందిర ప్రాణ ప్రతిష్ట మహోత్సవం కొనసాగుతుంది. రెండవ రోజు ధ్వజస్తంభన - హోమ కార్యక్రమం వేద పండితులతో మంత్రోచ్ఛారణల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. భజన భజంత్రీలతో భక్తుల కిటకిటలతో రామ భజనలు రామకీర్తనలు అభిషేక కార్యక్రమంలో జరిగాయి. బుధవారం వేదస్వస్తి, ప్రాతఃకాల పూజ, హోమములు, మహాస్నపనం, నేత్రోన్మీలనం, ధాన్యాధివాసం, మూలమంత్ర జప, తర్పణ, హోమములు, శయ్యాధివాసం, పుష్పఫలాధి వాసములు, అఘోర, పిండికా, శాంతిక పౌష్టిక, న్యాస హోమములు, తీర్థప్రసాద వితరణం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామాలయ చైర్మన్ ఆర్మూర్ సంతోష్ రెడ్డి, వైస్ చైర్మన్ సుకన్య రమేష్, సురుగుల పోశట్టి, అశోక్, రావుల పోశెట్టి లక్ష్మారెడ్డి, మోహన్ రెడ్డి, మురళి, భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# జలగాలంచ బ్రిడ్జిపై లారీ బస్సు ఢీ



**ములుగు ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**ములుగు జిల్లా తాడ్వాయి-పస్రా మధ్య జరిగిన లారీ, బస్సు ప్రమాదంలో సుమారు 20 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడినట్లు స్థానికులు తెలిపారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు అంబులెన్సుల ద్వారా క్షతగాత్రులను ములుగు ఏరియా ఆసుపత్రికి తరలించా రు. ప్రస్తుతం ములుగు ఏరియా హాస్పిటల్లో బాధితులకు చికిత్స అందిస్తున్నారు. పరిస్థితి విషమంగా ఉన్న పలువురిని మెరుగైన వైద్యం కోసం వరంగల్ తరలించను న్నట్లు వైద్యులు తెలిపారు

# అటవీ సంరక్షణపై అవగాహన సదస్సు




**ములుగు ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**మంగపేట మండలం కోమటిపల్లి శివారులో ముక్కిడి పోచమ్మ దేవాలయం వద్దా అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ సంరక్షణ అటవీ అగ్ని ప్రమాదాలు నివారణ చర్యలు వన్యప్రాణి సంరక్షణ గురించి గుత్తికొాయ గూడెం ముక్కుడు పోచమ్మ శాంతి నగర్ గ్రామంలో ప్రజలకు వివరిస్తూ చుట్టుప్రక్కల అటవీలోకి వచ్చే ప్రజలు భక్తులకు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అటవీ శాఖ అధికారు లకు సమాచారం ఇవ్వాలని అటవీ సంపద మనది మన అందరిదీ అటవీ పెరిగితే వర్షాలు బాగా కురుస్తాయి అందుకని అటవీలో అగ్ని ప్రమాదాలు జరగకుండా అందరం అటవీని కాపాడుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మండల అటవీ శాఖ డిప్యూటీ అధికారి పి కోటేశ్వర్ బీట్ అధికారులు ప్రశాంత్ కుమార్ శ్రీలత నవీన్ బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

# సమాఖ్య సమీకృత వ్యవసాయ క్షేత్రము ద్వారా వ్యవసాయ కుటుంబాలకు లబ్ధి



**ముధోల్ (మన వెలుగు) డిసెంబర్ 04 :**గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (ఐకేపీ ), కుటుంబాలకు జీవనోపాధి కల్పించేందుకు కేంద్రం మరియు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ క్షేత్రంలో చేప పిల్లల పెంపకం చేపడుతోందని ముధోల్ శాసనసభ్యుడు పవార్ రామారావు అన్నారు. ముధోల్ మండలం తరోడ గ్రామంలోని సమాఖ్య సమీకృత వ్యవసాయ క్షేత్రములో ఆయన జిల్లా అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ ఆధారిత కుటుంబాలను ఆదుకునేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఉచితంగా చేప పిల్లల పంపిణీ చేపట్టిందన్నారు. డ్వాక్రా మహిళలకు , మేలు జరిగే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా వ్యవసాయ కుటుంబాలు లబ్ధిపొందాలని కోరారు.

# ఇచ్చోడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సత్యవతి కొటేష్ ఉత్తర్వులు జారి చేసిన రాష్ట్ర ప్రభుత్వం



**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**పార్టీని నమ్ముకున్న వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుం దని మరో సారి నిరూపించుకుంది. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలం మేడిగూడ గ్రామానికి చెందిన కొమురం సత్యవతి కోటేశ్ ను ఇచ్చోడ మార్కెట్ కమిటీ చైర్మన్ నియమిస్తూ బుధవారం రోజున అధిష్ఠానం ఉత్తర్వులు జారీచేసింది. గత 20 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని కష్టకాలంలో పార్టీ వెంట ఉండి నడిపించిన కొమురం సత్యవతి కోటేష్ ను అధిష్ఠానం గుర్తించి పట్టం కట్టండి. ఆదివాసి తెగకు చెందిన వ్యక్తిని కాంగ్రెస్ పార్టీ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు ఇవ్వడంతో ఆదివాసి సమాజం కాంగ్రెస్ పార్టీ అధినా యకత్వం పై హర్షం వ్యక్తంచేశారు. గత ఎన్నో యేండ్ల నుండి కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ ఆదివాసి కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా బాధ్యతలు కొనసాగిస్తున్నాడు. దీంతో కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం కొమ్రం సత్యవతి కొటేశ్ సేవలను గుర్తించి ఇచ్చోడ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించినట్లు ఉత్తర్వులు జారీచే సింది.

# శక్తి అభియాన్,ఇందిరా ఫెలోషిప్ జాతీయ శిక్షణ తరగతులు ప్రారంభం




**అదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**ఆదిలాబాద్ జిల్లా మావల మండల కేంద్రంలో తిరుమల క్లాసిక్ గార్డెన్ లో శక్తి అభియాన్,ఇందిరా ఫెలోషిప్ జాతీయ శిక్షణ తరగతులు బుధవారం ప్రారంభమయ్యా యి.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శక్తి అభియాన్ జాతీయ చైర్మన్ మణిశర్మ పాల్గొన్నారు. ఉమ్మడి ఆదిలా బాద్ జిల్లా ఇందిరా ఫెలోషిప్ కోఆర్డినేటర్, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జి ఆత్రం సుగుణక్క ఆధ్వర్యంలో జరిగిన ఈ శిక్షణ తరగతులకు వివిధ రాష్ట్రాలకు చెందిన శక్తి అభియాన్,ఇందిరా ఫెలోషిప్ కోఆర్డినేటర్లు పాల్గొన్నా రు.ఈ సందర్భంగా ఆదివాసి చట్టాలపై న్యాయవాది పెందూరు గోపి, ఆదివాసి ఉద్యమాలపై మానవ హక్కుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఆత్రం భుజంగరావు,అటవీ హక్కులపై మహేందర్,మహిళలు వ్యవసాయంలో రాణిం చటం ఎలా అనేదానిపై కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి వివరించారు. అంతకు ముందు శక్తి అభియాన్ జాతీయ చైర్మన్ మణిశర్మను ఆత్రం సుగుణక్క సన్మానించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ... దేశంలోనే మొట్టమొదటిసా రిగా ఆదిలాబాద్ జిల్లాలో మూడు రోజులపాటు శక్తి అభియాన్ శిక్షణ తరగతులు జరుగుతున్నాయని తెలిపారు. మహిళల హక్కులు, రాజకీయంగా,సామాజికం గా, ఉద్యోగ పరంగా హక్కుల కోసం పోరాటం చేయడానికి ఒక వేదిక కావాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనల మేరకు శక్తి అభియాన్ సంస్థను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మొదటి రోజు మహిళల హక్కుల పై పలువురు వక్తలు వివరించడం జరిగిందని అన్నారు.రెండవ రోజు గురువారం ఆదిలాబాద్ రూరల్ మండలంలోని ఖండాల గ్రామములో పర్యటించి అక్కడి ఆదివాసి మహిళలతో మమేకమై వారి జీవన విధానాన్ని తెలుసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ కోఆర్డినేటర్ డాక్టర్.సౌజన్య, రాష్ట్ర కోఆర్డినేటర్ శివలాల్, జిల్లాకు చెందిన ఇందిరా ఫెలోషిప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పదోన్నతితో బాధ్యతలు మరింత అధికమవుతాయి

**ఎస్సైగా పదోన్నతి పొందిన వేలిముద్రల నిపుణుడు ఏఎస్ఐ పి శ్రీనివాస్**

**భుజాలపై స్టార్ పదోన్నతి చిహ్నాన్ని**

**అలంకరించి, అభినందించిన జిల్లా ఎస్పీ**

**వేలిముద్రలను కనుగొనడంలో, నేరస్తులను కనుగొనడంలో కీలకపాత్ర**

**ఆదిలాబాద్ ప్రతినిధి (మన వెలుగు) డిసెంబర్ 04 :**పదోన్నతి పొందిన ప్రతి ఒక్కరూ మరింత ఉత్సాహంగా విధులను నిర్వర్తిస్తూ ఉండాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ గౌష్ ఆలం తెలియజేశారు. నేరస్తుల వేలి ముద్రలను కనుగొనడంలో దిట్టగా పేరుందిన శ్రీనివాస్ ఫింగర్ ప్రింట్ ఏఎస్ఐ 20 సంవత్సరములు ఆర్మీ నందు విజయవం తంగా ఉద్యోగం నిర్వర్తించి తెలంగాణ రాష్ట్ర పోలీసు వ్యవస్థలోకి 2020 సంవత్సరంలో ఫింగర్ ప్రింట్ ఏఎస్ఐ గా అడుగుపెట్టి ఎస్సైగా పదోన్నతి పొందడం జరిగింది. స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ గౌస్ ఆలంచే పదోన్నతి స్టార్ చిహ్నాన్ని భుజాలపై అలంకరించి, అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... పదోన్నతితో బాధ్యతలు మరింత పెరుగుతాయని, మరింత పనిత నాన్ని ప్రదర్శిస్తూ జిల్లా పోలీసు కీర్తిని పెంపొందించాలని తెలియజేశారు. ముఖ్యంగా దొంగతనాలు, కీలకమైన కేసుల నందు నేరస్తుల వేలిముద్రలను కనుగొనడంలో ముఖ్యపాత్రను పోషిస్తూ, నేరాలను చేసిన నేరస్తులను పట్టుకోవడంలో ఉత్తమ ప్రతిభ కనబరిస్తూ ఉండాలని తెలియజేశారు. పి శ్రీనివాస్ గతంలో 20



సంవత్సరముల పాటు ఆర్మీ నందు ఉద్యోగం నిర్వర్తించి పదవీ విరమణ పొంది, ప్రస్తుతం తెలంగాణ పోలీసు వ్యవస్థకు సేవలు అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీసీ దుర్గం శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వ ర్లు, హెడ్ కానిస్టేబుల్ రమేష్, సిబ్బంది గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్ గుడ్ న్యూస్.. ఇది కదా కావాల్సింది.. ఇందిరమ్మ ఇళ్లపై లేటెస్ట్ అప్డేట్..

**హైదరాబాద్:** రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ వస్తోంది.. తాజాగా.. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ప్రభుత్వం అదిరిపోయే అప్డేట్ ఇచ్చింది.. డిసెంబర్ మొదటి వారంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు..%రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ వస్తోంది.. తాజాగా.. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై ప్రభుత్వం అదిరిపోయే అప్డేట్ ఇచ్చింది.. డిసెంబర్ మొదటి వారంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించనున్నట్లు ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.. డిసెంబరు రెండో వారం నాటికి లబ్ధిదారులకు ఉత్తర్వులు విడుదల చేసేలా కసరత్తు చేయాలని ఆదేశించారు. దీనిలో భాగంగా మొదటి విడతగా నిరుపేదలకు ఈ పథకాన్ని వర్తింపజేయనున్నారు. ఈ క్రమంలోనే.. ఇందిరమ్మ ఇళ్ల పథకంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అదిరిపోయే న్యూస్ చెప్పారు. ఈనెల 5నుంచి ఇందిరమ్మ ఇళ్ల యాప్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు చెప్పారు.. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు.

ఇందిరమ్మ రాజ్యం అంటేనే .. ఇందిరమ్మ ఇళ్లు అని చెప్పారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.. రాష్ట్రవ్యాప్తంగా మొదటి విడతగా 4.5లక్షల ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు చెప్పారు. రాబోయే నాలుగేళ్లపాటు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ కొనసాగుతోందన్నారు. త్వరలోనే ప్రతి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని మంత్రి తెలిపారు. వీటికోసం ఇప్పటికే.. 3వేల కోట్లను కేటాయించామని.. గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలను నియమించినట్లు తెలిపారు.

ఇక, సంక్రాంతి తర్వాత రైతు భరోసా ఇస్తామన్నారు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఇప్పటికే రైతులకు 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశామన్నారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు వడ్లకు 250 రూపాయలు బోనస్ ఇచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు 500 రూపాయలు బోనస్‌గా ఇస్తున్నామని



తెలిపారు. ఎన్నికల వరకే రాజకీయాలని ఆతర్వాత అభివృద్ధి పైనే దృష్టి పెట్టినట్లు మంత్రి చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి వారిలో నమ్మకాన్ని పెంచుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి చెప్పారు.ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి.. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కల్యాణ లక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన సభలో మంత్రి పొంగులేటి ప్రసంగించారు.

# ట్రాఫిక్ కష్టాలకు చెక్.. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రెండో అతి పెద్ద ఫ్లైఓవర్

**హైదరాబాద్:** గ్రేటర్ పరిధిలో మరో భారీ ఫ్లైఓవర్.. కమింగ్‌సూన్. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక భాగ్యనగరంలో నిర్మించిన అతిపెద్ద ఫ్లైఓవర్.. సీఎం చేతుల మీదుగా జాతికి అంకితం కాబోతోంది. ఎక్కడ.. ఏ ప్రాంతంలో ఎప్పుడు.. ప్రస్తుతం ఫ్లైఓవర్ స్టేటస్ రిపోర్ట్ ఏంటి.. పూర్తి డీటెయిల్స్‌తో గ్రౌండ్ రిపోర్ట్ మీకోసం.జంటనగరాల వాసులకు మరో శు భవార్త. నెహ్రూ జులాజికల్ పార్క్ నుంచి అరాంఘర్ సిక్స్ లేన్ ఫ్లైఓవర్ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టు ఎట్టకేలకు పట్టాలెక్కబోతోంది. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభానికి సిద్ధమైంది. ఇది భాగ్యనగరంలోనే అతిపెద్ద రెండో ఫ్లైఓవర్.24 మీటర్ల వెడల్పు, నాలుగు కిలోమీటర్ల పొడవైన ఈ ఫ్లైఓవర్ కోసం 636 కోట్ల రూపాయలు ఖర్చయింది. ఫ్లైఓవర్‌కు రెండువైపులా ఎనిమిది కిలోమీటర్ల సర్వీస్ రోడ్డు పూర్తి చేయడమే ప్రాజెక్టులో అతి పెద్ద సవాల్. అడ్డుగా ఉన్న నిర్మాణాలను కూల్చివేసి సర్వీస్ రోడ్‌ను చకచకా నిర్మిస్తున్నారు.ఫ్లైఓవర్ పనులు దాదాపుగా 90 శాతం పూర్తయ్యాయి. హెచ్ఎండీఏ ఉన్నతాధికారులతో కలిసి బల్దియా కమిషనర్ ఇటీవలే పనులను పర్యవేక్షించారు. నాలుగు రోజుల్లో సర్వం సిద్ధమై.. సీఎం చేతుల మీదుగా ప్రజలకు అంకితం అవుతుంది. నగరం అంతటా పట్టణాభివృద్ధిని పెంపొందించే లక్ష్యంతో చేపట్టిన "ప్రజాపాలన%-%ప్రజా విజయోత్సవాలు" కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కీలక ప్రాజెక్టును అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ ఫ్లై



ఓవర్ వల్ల శాస్త్రిపురం, కాలాపత్తర్ వంటి కీలకమైన జంక్షన్‌లలో ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గుతుందని భావిస్తున్నారు.

ఇది గనుక అందుబాటులోకి వస్తే.. జూపార్క్ నుంచి ఆరాంఘర్ మీదుగా శంషాబాద్ ఇంటర్ నేషనల్ ఎయిర్‌పోర్టు, మహబూబ్‌నగర్, కర్నూలు, అనంతపురం, బెంగళూరు వెళ్లేవారికి ట్రాఫిక్ఇబ్బందులు తప్పుతాయి. తాడ్ బన్, దానమ్మ హట్స్, హసన్ నగర్ జంక్షన్లలోని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఇక ఆగాల్సిన పనే ఉండదు. జూపార్క్‌కు వచ్చే సందర్శకులు, పాతబస్తీ వైపు వెళ్లే వాహనాలకు ప్రయాణం సులభతరం అవుతుంది.